www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 4 జనవరి 2024

5

అన్నమయ్య



గౌరవాన్ని పెంచే బాధ్యత న్యాయవాదులదే : జడ్జి

ప్రజాశక్తి - రాయచోటి

భారతదేశ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచి దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత న్యాయవాదుల భుజస్కందాలపై ఉంటుందని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. ఐఎఎల్ కేలండర్, డైరీలను బుధవారం 5వ అదనపల్లి జిల్లా జడ్జి కోర్టు హాల్లో ఆయన ఆవిష్కరించారు. ఐఎఎల్ కడప, అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ జాయింట్ సెక్రెటరీ ఖాదర్ బాషా నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ న్యాయవాదులు న్యాయవ్యవస్థలో భాగమని ప్రజల హక్కులను కాపాడడంలో ముందుంటారని చెప్పారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌తో సహా దేశంలో చాలామంది స్వాతంత్ర్య సమరయోధులుగా న్యాయవాదులు ఉన్నారని పేర్కొన్నారు. క్లిష్ట సమయాలలో న్యాయవాదుల పాత్ర దేశంలో మరిచిపోలేనిదని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతమున్న న్యాయవాదులు న్యాయవ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు షరీఫ్, రాజ్ కుమార్ రాజు, ధనుంజయ్ కుమార్, చిన్నయ్య, ఆనంద్ కుమార్, అజంతుల్లా, రెడ్డయ్య, రమణ, రాజ్ కుమార్, రవిశంకర్, ఆదిరెడ్డి నాయక్, నిరంజన్, సయ్యద్, ఖీజార్ అలీ, జూనియర్ ఆనంద్, ఖుష్ణుమా, వరలక్ష్మి, శివమ్మ, మహబూబ్ జాన్ పాల్గొన్నారు.



రాయచోటి : జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న అంగన్వాడీలు



మదనపల్లి : పోలీసుస్టేషన్‌లో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

అంగన్వాడీలను అడ్డుకున్న పోలీసులు

జాతీయ రహదారిపై రాస్తారోకో, ఉద్రిక్తత

ప్రభుత్వ జిఒ ప్రతులు దహనం

భారీ మానవహారంతో నిరసన

దద్దరిల్లిన కలెక్టరేట్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. జిల్లాలోని అన్ని మండలాల నుంచి అంగన్‌వాడీలు కలెక్టరేట్ వద్దకు కదిలివచ్చి కదం తొక్కారు. హామీలు అమలు చేయాలనే నినాదాలతో హోరెత్తించారు. శాంతియుత నిరసన తెలియజేసేందుకు వచ్చిన అంగన్‌వాడీలను నిరోధించేందుకు పోలీసులు భారీగా మోహరించారు. అంగన్‌వాడీల కంటే ముందే పోలీసులు కలెక్టరేట్ చేరుకుని బారికేడ్స్, ముళ్లకంచె అడ్డుగా వేశారు. వీటిని లెక్కచేయకుండా వందలాది మంది రోడ్డుపైనే బైటాయించారు. 5వ తేదీ నుంచి ప్రభుత్వం అంగన్వాడీలను విధుల్లోకి చేరాలన్న జిఒలను జాతీయ రహదారిపై దహనం చేశారు.

పజాశక్తి–రాయచోటి టౌన్

కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ఆందోళనలో ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాసనసభ్యులకు వేతనాలు పెంచుకోవడం శ్రమ జీవులు వేతనం అడిగితే బెదిరిండం మానుకోవాలని తెలిపారు. శాసనమండలి రద్దు చేస్తామని తిరిగి శాసన మండలి ఎన్నికలకు రావడం పోరాటాల ద్వారానే సాధ్యమైందని తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్రల మాదిరి అంగన్వాడీలకు హామీలు అమలుచేయాలన్నారు. ధరలకునుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు అములు చేయాలని తెలిపారు. తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని హామీ నెరవే ర్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటి సంక్షేమ పథకాల అమలు కోసం వెనక్కి తగ్గేది లేదని నినదించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చంద్రశేఖర్, ఎ.రామాం జులు, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, కోశాధికారి టి.హరిశర్మ, రవికు మార్, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ నాయక్, అంగన్వాడీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల శ్రీలక్ష్మి, రాజేశ్వరి, కోశాధి కారి పి.బంగారుపాప, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్యలక్ష్మి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, గంగాధర్, సిద్ధగాల్ల శ్రీనివాసులు, కృష్ణయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయ రామయ్య, పి.మణి, కెవిపిఎస్ జిల్లా కో–కన్వీనర్ డిసి.వెంకటయ్య, ఐద్వా భాగ్యమ్మ, నాయకులు కృష్ణప్ప, మహేష్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు అన్నారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 23వ రోజు సందర్భంగా కలెక్టరేట్ ముట్టడి పిలుపు ఇవ్వడంతో తెల్లవారుజామున నాలుగు గంటలకు ఇంటి వద్దకు వచ్చి పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. తమ హక్కులను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అనంతరం అంగన్వాడీలు కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేపట్టడంతో 11 గంటలకు విడుదల చేశారు. **నిమ్మనపల్లి:** అంగనవాడీ కార్యకర్తలను నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్లో ఉదయం నుంచి పోలీసులు నిర్బంధించారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం 23 రోజులుగా పోరాడుతున్న అంగనవాడీ కార్యకర్తలు, కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు వెళుతుండగా కదిరాయిచెరువు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం వరకు అంగన్వాడీలను పోలీస్ స్టేషన్‌లోనే ఉంచారు. ఈ సందర్భంగా అంగనవాడీలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోగా మాపై నిరంకుశ వైఖరితో ప్రవర్తిస్తున్నాదని, ఇప్పటికైనా అంగనవాడీ కార్యకర్తల శ్రమను, సేవలను ప్రభుత్వం గుర్తించి తమ న్యాయమైన డిమాండ్లను కచ్చితంగా నెరవేర్చాలని పేర్కొన్నారు. **రాజంపేట అర్బన్ :** అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు చేపట్టిన కలెక్టరేట్ నిరసనకు వెళుతున్న రాజంపేట, రైల్వేకోడూరు, చిట్వేలి ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీలను మండల శివారు ప్రాంతమైన పాలెం వద్ద పోలీసులు వారిని అడ్డుకొని వాహనాలు దించి వేశారు. ఆగ్రహించిన అంగన్వాడీలు రోడ్డుపైనే బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ అక్కడకు చేరుకుని అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించారు. సుమారు రెండు గంటలసేపు రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలను చివరికి పోలీసులు వదిలివేయడంతో రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.సరోజనమ్మ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గంగాధర్, పట్టణ కార్యదర్శి సికిందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయరాం, పందికాళ్ళ మణి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సెల్వకుమార్, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **మదనపల్లి :** న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తు ఈ రోజు కలెక్టరేట్‌కి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్‌కు బయలుదేరి వెళు తున్న అంగన్వాడీ కార్యకర్తలను తాలూకా పోలీసులు అరెస్టు చేసి నిర్బందించారు. అంగన్వాడీలకు జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి, జనసేన నాయకులు కార్యకర్తలు వీరామహిళలతో కలసి పరామర్శించి వారికీ అండగా జనసేన పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డెమ్మ, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నవాజ్, లవన్న, పట్టణ ఉపాధ్యక్షులు పురం నగేష్, గంగులప్ప, జెనరల్ సెక్రటరీ పవన్ శంకర,పట్టణ జనరల్ సెక్రటరీ జవిలి మోహన్‌కృష్ణ, జెస్వంత్ పాల్గొన్నారు.



రాయచోటి : కలెక్టరేట్ ఎదుట నిరసనలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు



రాజంపేట : రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



నిమ్మనపల్లె : పోలీసుస్టేషన్‌లో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

పనికితగ్గ వేతనం ఇవ్వాలి

చేతులకు తాళ్లు కట్టుకొని, పొర్లుదండాలు పెడుతూ నిరసన



రాయచోటి : నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి–రాయచోటి టౌన్

మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.చెన్నయ్య, సి.రాం బాబు అన్నారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. చేతులకు తాళ్లు కట్టి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపల్ ఉద్యోగ, కార్మికులు తమ సమస్యల పరిష్కారం చేయాలని ప్రభుత్వ పెద్దలకు అభ్యర్థిం చన ఫలితం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాల న్నారు. కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జిఒ ఆర్‌టి నెంబర్ 30 ప్రకారం పంపు ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వర్కర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, ఆఫీసు నిర్వహణ కార్మికులకు వేతనాలు పెంచుతామని మూడేళ్లుగా హామీలతోనే సరిపెడు తున్నారని విమర్శించారు. మున్సిపల్ కార్మికులు 10–15 ఏళ్లుగా నైపుణ్యంతో కూడిన పనులు నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం దాగా చేస్తోందని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలుకి నోచుకోవడం లేదని తెలిపారు. పట్టణాల విస్తీర్ణం, జనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికులను పెంచడం లేదన్నారు. విశ్వ విపత్తు కరోనా సందర్భంగా తీసుకున్న అదనపు సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని చెప్పారు. సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామన్న హామీని విస్మరించారని పేర్కొన్నారు. ఈ సమ్మెతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి నరసింహ సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సిద్దయ్య, పెద్ద మంగమ్మ, తిరుపతమ్మ, అంజనేయులు, రవికుమార్, వై.వెంకటరమణ, రమణమ్మ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** పారిశుధ్య కార్మికులు పురపాలక కార్యాలయం ఎదుట దీక్షాశిబిరంలో పొర్లు దండాలు పెట్టి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఓబయ్య, నాయకులు లక్ష్మీదేవి, ప్రసాద్, రమణ, రెడ్డయ్య, రమేష్ పాల్గొన్నారు.



రాజంపేట : నిరసన తెలుపుతున్న కార్మికులు

మూల్యం చెల్లించక తప్పదు : యుటిఎఫ్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

బకాయిలు చెల్లించకుంటే మూల్యం చెల్లించక తప్పదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్ , అధ్యక్షులు హరిప్రసాద్ పేర్కొన్నారు. రాయచోటి కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం 12 గంటలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎ, పిఆర్‌సి అరియర్లు, పిఎఫ్ రుణాలు, ఎపి జిఎల్ఐ మొత్తం కలిపి సుమారు రూ. 19 వేల కోట్ల ప్రభుత్వం బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతినెలా 1న వేతనాలు చెల్లించాలని, 12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. అంతవరకు 30 శాతం ఐఆర్‌ను ఇవ్వాలని, మునుపటి పిఆర్‌సి బకాయులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్, జిపిఎస్ అనేటువంటివి చాలా దుర్మార్గమైనటువంటివని అన్నారు. ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తానని చెప్పి ఇప్పుడు మాట తప్పి మడమ తిప్పాడని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరితో ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. ధర్నాకు సిఐటియు, ఎఐటియుసి, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎ, మైనారిటీ హక్కుల పరిరక్షణ వేదిక వంటి ప్రజా సంఘాలు, ఎస్‌టియు, పిఎస్‌టియు తదితర ఉపాధ్యాయ సంఘాలు,తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం సావిత్రి భాయ్ ఫస్త్రలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు హేమలత, జిల్లా సహ అధ్యక్షులు శివారెడ్డి,జిల్లా ఆర్థిక కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు , జిల్లా కార్యదర్శులు పురం వెంకటరమణ, వెంకటసుబ్బయ్య, రమణమూర్తి, దావుద్దీన్, అక్రంబాష , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి ఆడిట్ కమిటీ సభ్యులు విశ్వనాథరెడ్డి నాయకులు రాజా రమేష్, చంద్రశేఖర్ ,హాఫీజిల్లా, సుధాకర్ ,నాగేంద్ర, రమేష్, ఉదయ భాస్కర్, తిరుపతి, అంజాద్, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జాబిర్

తప్పల్లేని ఓటర్ల జాబితా తయారు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి- రాయచోటి

తప్పులు లేని ఓటరుజాబితా తయారు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్, అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా 2024, సాధారణ ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎన్నికల విభాగం అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తప్పులు లేని ఓటర్ జాబితా తయారు చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పిఎస్ఇ, డిఎస్ఇ అంశంలో భాగంగా 7, 15, 30 రోజులు పైబడిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. పిఎస్ఇ, డిఎస్ఇలో వందశాతం ఫారం 7 జనరేట్ చేయాలన్నారు. డబుల్ ఎంట్రీలు ఉండకుండా చూసే బాధ్యత తహశీల్దార్లు, ఆర్‌డిఒలపైనే ఉందని చెప్పారు. క్లస్టర్ వారీగా ఫారం 7, ఫారం 8, సాంకేతిక సమస్యతో పెండింగ్ ఉన్నవాటిపై బిఎల్ఒలతో తహశీల్దార్లతో సమావేశం నిర్వహించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఓటర్ గుర్తింపు కార్డులు ఎప్పటికప్పుడూ పంపిణీ చేయాలన్నారు. డూప్లికేట్ ఓట్లును ఒకటికి రెండు సార్లు పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తొలగించాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఫారాలు లేకుండా వెంటనే క్లియర్ చేయాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ వివిధ అంశాలలో ఎన్నికల విభాగం అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

సముచిత స్థానం కల్పించే పార్టీకే మద్దతు

- కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే కురబలకు సముచిత స్థానం కల్పిస్తుందో ఆ పార్టీకి తమ మద్దతు ఉంటుందని కురబ కురుమ, కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం విలేక రుల సమా వేశంలో అయన మాట్లా డుతూ 2009లో పుంగ నూరులో, 2014లో మదన పల్లెలో ఎమ్మెల్యే టికెట్లు కేటా యిస్తామని తెలుగు దేశం పార్టీ నమ్మించి మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. 2018వ సంవత్సరంలో కుప్పం నుంచి సుమారు 250 మంది కురబ సభ్యులతో ప్రజా దర్బారుకు వెళ్లి కుప్పంలో కురబ కమ్యూనిటీ హాలు 70 శాతం పూర్తయిందని చెప్పారు. మిగతా 30 శాతం పూర్తి కావడానికి నిధులు కేటాయించాలని కోరితే అందుకు చంద్రబాబు నాయుడు ఆగ్రహించి నిధులు లేవని అనరన్నారు. అనంతరం 2019లో అనంతపురం జిల్లాలో లక్ష మందితో కురబ గర్జన నిర్వహించామన్నారు. ఈ గర్జనను చూసి జగన్మోహన్ రెడ్డి 2019లో రెండు ఎమ్మెల్యే టికెట్లు, ఒక ఎంపీ టికెట్ అవకాశం కల్పించారన్నారు. కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ వై జంక్షన్‌లో కనకదాసు విగ్రహాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేశామన్నారు. దీన్ని బట్టి చూస్తే వైఇపి నాయకులకు కురబల మీద ఉన్న ప్రేమ, అభిమానం ఏ పాటిదో అర్థమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కురబలకు రాష్ట్ర వ్యాప్తంగా 7 ఎమ్మెల్యే, 2 ఎంపీ, 2 ఎమ్మెల్సీ, 2జడ్పీ చైర్మన్, 5 నామినేటెడ్ పదవులు, 1 మేయర్, 1 మునిసిపల్ చైర్మన్ పదవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే ఈ పదవులు ఇస్తుందో ఆ పార్టీకి కురబ సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసులు

పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. బుధవారం కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 1 నుంచి పెంచిన పెన్షన్ల లబ్ధిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి వర్చువల్ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని 3210 మందికి కొత్తగా పింఛన్లు, 1,88,272 మందికి రూ.2750 నుండి రూ.3000 పెంపుదలతో మొత్తంగా 2,26,790 మందికి రూ 67.31 కోట్ల లబ్ధి చేకూరింది. రాయచోటి కలెక్టరేట్ స్పందన హాల్లో ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా పథకాలను ప్రజల ముంగిటికే అందిస్తోందని చెప్పారు. ఎక్కడ లంచాలు, సిఫారసులకు తావు లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహకారాన్ని అందుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాక్షించాలని తెలిపారు. అవ్వ తాతలు, వితంతువులు, వికలాంగులకు ఇకపై ప్రతినెల రూ.2,750 నుంచి రూ.3వేల చొప్పున పెంచిన పెన్షన్ల లబ్ధిని అందజేస్తున్నాని చెప్పారు. జనవరిలో కొత్తగా 3210 మందికి పింఛన్లను మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలనలో ముఖ్యమంత్రి జగన్ నూతన వరవడి సృష్టించారన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పింఛన్లను క్రమంగా రూ.3000 వరకు పెంచిందన్నారు. అనంతరం వైఎస్ఆర్ పింఛను కానుక లబ్ధి రూ. 67.31 కోట్ల మెగా చెక్కును జెసి, మున్సిపల్ చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, పింఛన్ల ఏపీడీ గంగాధర్ గౌడ్, డిఆర్‌డిఎ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ద్వారకనాథ్‌రెడ్డికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

టిడిపిలోకి మాజీ ఎమ్మెల్యే 'ద్వారక'

ప్రజాశక్తి–రాయచోటి/రామాపురం

సార్వత్రిక ఎన్నికల ముంగిట అధికార వైసిపికి షాక్ తగిలింది. జిల్లా రాజకీయ నాయకుల్లో సీనియర్ నాయకునిగా పేరొందిన లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి బుధవారం టిడిపిలో చేరడం ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికలకు సీరియస్‌గా కసరత్తు చేస్తున్న వేళ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి బామర్ది, సీనియర్ నాయకుడు ప్రతిపక్ష టిడిపిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంమక్షంలో చేరడం చర్చనీయాంశంగా మారింది. 1994లో గడికోట ద్వారకానాథ్‌రెడ్డి లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ తరపున గెలు పొందారు. 1999లో తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2009లో ఆయన టికెట్ కోసం ప్రయత్నించినా టికెట్ దక్కలేదు. 2014, 2019లో వైసిపి టికెట్ ఆశించినా దక్కలేదు. అనంతరం ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ప్రస్తుతం ఆయన రాయచోటి టిడిపి టికెట్ ఆశిస్తున్నారు. ద్వారక తండ్రి రామసుబ్బారెడ్డి 1978లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. 1962 నుంచి ఈయన కుటుంబం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంది. సినీ హీరో దివంగత నందమూరి తారకరత్న సతీమణి అలేఖ్యారెడ్డికి ఈయన మేనమామ. ద్వారక చేరిక కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్‌రాజు, టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు సుగువాసి ప్రసాద్ బాబు, టిడిపి నియోజకవర్గ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఉన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, పెద్దిరెడ్డి

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

-శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని తవళం గ్రామం శ్రీ యోగ నేలమల్లేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారిణి మంజుల, వైసిపి మాజీ మండల అధ్యక్షులు ఆర్‌ఐ.రమణారెడ్డి అధ్యక్షతన, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు పెద్దిరెడ్డి, మదనపల్లి ఆర్‌డిఒ ఎమ్.ఎస్.మురళి, ఎంపిపి నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉదయం 8.30 గంటలకు ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ మంజుల మాట్లాడుతూ శ్రీ నేలమల్లేశ్వర స్వామి దేవస్థానం రాజుల కాలం నాటి నుంచి పవిత్ర దేవాలయంగా చరిత్ర కలిగి ఉందని అన్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పునర్నిర్మాణ పనులను దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా చేపట్టినట్లు తెలిపారు. ఆలయాన్ని పూర్తిగా పునర్నిర్మాణానికి రూ.3.18 కోట్లకు పైగా నిధులు అవసరం ఉన్నందున ప్రభుత్వానికి ఆ మేరకు నివేదికలను అందించగా, మొదటి దశలో గర్భగుడి నిర్మాణానికి కోటి రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి కె.ప్రమీలమ్మ భర్త వైసిపి మాజీ మండల అధ్యక్షులు ఆర్.ఐ.రమణారెడ్డి, దేవాదాయశాఖ అధికారులు నివేదికలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకవచ్చామన్నారు. భూమిపూజ కార్యక్రమంలో ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, శంకర, గంగాధర, రవి, రవీంద్ర, నారాయణ, ఆలయ అర్చకులు లక్ష్మణస్వామి, శంకరశర్మ స్వామి, నాగరాజస్వామి, తహశీల్దార్ మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, వైసిపి నాయకులు నిషార్‌అహ్మద్, సదాశివరెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రేపు పింఛన్ల పెంపు ఉత్సవాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

వైఎస్‌ఆర్ పింఛన్ పెంపు ఉత్సవాలను ఈనెల 5న మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శేషగిరిరావు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దారులకు ప్రస్తుతం ఇస్తున్న పింఛన్‌ను రూ.2,750లను జనవరి నెల నుంచి రూ.3వేలు రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. రూ.3వేలకు పెంచిన పింఛన్‌ను శుక్రవారం నిమ్మనపల్లి సచివాలయం వద్ద పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించి, మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా చేతులమీదుగా పెంచిన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. మండలంలోని పింఛన్ దారులు కార్యక్రమానికి హాజరై పింఛన్‌ను పొందాలని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సంక్షేమ విద్యా సహాయకులు, వాలంటీర్లు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

నేడు కలకడ, గాలివీడులో..

కలకడ: ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిచే గురువారం పెంచిన పింఛన్‌లను పంపిణీ చేస్తున్నట్లు జరుగుతుందని మండల పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పింఛన్‌లు రాని వారిని గుర్తించి వారికోసం నూతన పింఛన్లను మంజూరు చేయించి రూ.3వేలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని స్థానిక మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు మండలంలోని జడ్‌పిటిసి, ఎంపిపి, మార్కెట్ యార్డ్ చైర్మన్, సర్పంచ్‌లు, సచివాలయం కన్వీనర్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **గాలివీడు :**ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఎంపిడిఒ సభాభవనంలో పెంచిన రూ.3వేలు పింఛన్‌ను ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. గోరాన్‌చెరువు, గాలివీడు గ్రామ పరిధిలో ఉన్న పింఛన్‌దారులకు పింఛన్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

పెట్రోలు బంక్ ప్రారంభం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని పోలి అప్పారాజుపేట సమీపంలో బుక్కే కృష్ణనాయక్ ఫిల్లింగ్ స్టేషన్ హెచ్.పి పెట్రోల్ బంకును బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు పేర్కొన్నారు. పాల్గొని రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకు యాజమాన్యం బత్యాలకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని బత్యాల వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంనగర్ నరసింహ, క్లస్టర్ ఇన్‌ఛార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు, ఐదవ వార్డు అధ్యక్షుడు తేజాల ఆనంద్, తెలుగుయువత అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అనమలగుండం విజయ్‌కుమార్, యూనిట్ ఇన్‌ఛార్జి ఆళ్లగడ్డ రామగోవిందరాజు, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య యాదవ్, సి.మహేష్ నాయుడు పాల్గొన్నారు.

రేపు రెడ్డివారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోమారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపిడిఒ శేషగిరిరావు అన్నారు. మండలంలో ఈనెల 5 నుంచి మార్చి 26 వరకు ప్రతి గ్రామంలోనూ రెండవసారి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజల ఆరోగ్యానికి, వైద్య సేవలకు అవసరమైన సదుపాయాలను అందించనున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య సేవలు అవసరమైన వారిని పరీక్షించి, వారికి మెరుగైన వైద్య సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర కార్యక్రమాన్ని వెళ్లి తిరిగి వస్తూ పెద్ద ఓరంపాడు కమ్మపల్లి గ్రామానికి చెందిన తిరుపయ్య గుండెపోటుతో మృతి చెందాడు. రైల్వేకోడూరులో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సదస్సు ముగించుకొని తన స్వగృహమైన పి.కమ్మపల్లి బస్సులో వస్తుండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఆర్‌టిసి బస్సులోనే మృతి చెందాడు. తిరుపయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వం చొరవచూపి తక్షణమే తిరుపయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. తిరుపయ్య మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట


కార్యాలయానికి చేరిన డస్ట్‌బిన్‌లు

పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగా పట్టణంలో ప్రతిరోజు పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని, నగర పంచాయతీకి డస్ట్‌బిన్‌లు తెప్పించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బి.కొత్తకోట నగర పంచాయతీ సుందరీకరణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజలు ఎక్కువగా చెత్తవేసే స్థలాలను గుర్తించి అక్కడ డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు చెత్త ఎక్కడపడితే అక్కడ వేయ కుండా డస్ట్ బిన్లలో వేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలన్నారు.

సామాజిక విప్లవమూర్తి సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి-పీలేరు


బి.కొత్తకోట: సావియిత్రి బాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బాస్, విసికె పార్టీ నాయకులు

సామాజిక విప్లవ మూర్తి సావిత్రి బాయిపూలే అని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం మండలంలోని అగ్రహారం పంచాయతీ, ఎస్‌టి కాలనీలో సావిత్రిబాయి పూలే193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మహిళల హక్కులు, విద్య కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. మహిళా ఉపాధ్యాయినిగా, మహిళలు చదువుకోవడం ద్వారానే సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారిత సాధిస్తారని, వారి హక్కులను స్వేచ్ఛాయుత వాతావరణంలో పొందడానికి కావలసిన పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించాలని గొంతెత్తి పోరాడిన ధీర వనిత అని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన సమాన పనికి సమాన వేతనం, సమాన హక్కులను సాధించుకోవడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు కె.రాజమ్మ, రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్య క్షులు కిల్లా విజయ్ కుమార్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో-కన్వీనర్ పాలకుంట శ్రీని వాసులు, మాలమహానాడు సీనియర్ నాయకులు కె.గట్టప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, భారతీయ అంబేద్కర్ సేవా సంఘం జిల్లా అధికార ప్రతినిధి మచ్చా రెడ్డయ్య, జిల్లా వ్యవసాయ అధ్యక్షులు దప్పేపల్లి సురేంద్ర, పీలేరు మండల అధ్యక్షులు చీకటిపల్లి మల్లికార్జున, భారతీయ అంబేద్కర్ సేన కార్యవర్గ సభ్యులు హరినాథ, గురవయ్య, అంగన్వాడీ కార్యకర్త, విద్యా ర్థులు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు. **ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో..** సావిత్రిబాయిపూలే జయంతిని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పీలేరు-తిరుపతి మార్గంలోని టిటిడి కల్యాణ మండ పంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంఎస్‌పి నియోజకవర్గ బాధ్యులు గండికోట వెంకటేష్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌ఛార్జి చరణ్ కుమార్, ఎంఎస్‌ఎఫ్ యశస్విని, ఎంఎంఎస్ నాయకురాలు నిర్మల, మల్లేశ్వరి, రెడ్డమ్మ, మాధవి పాల్గొన్నారు. **మదనపల్లి :** సావిత్రిబాయి పూలే 193వ జయంతిని వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం, సంప్రదాయాలు, కట్టుబాట్లు, పద్ధతులు మధ్య మహిళా లోకం వివక్షను చూసి చెలించిన సావిత్రి బాయి పూలే విద్యతోనే మహిళా అభ్యుదయం సాధ్య మని అన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షు రాలు అరవ నిర్మలమ్మ, వలసల అరుణ, డి నాగవేణి, జి మధుర, ఎం కుమారి, వి సుజాత, బి శివమ్మ, ఆర్ నాగ మణి, వి.శంకరమ్మ, ఉపాధ్యక్షుడు సద్దల జయసింహ, మదనపల్లిటౌన్ అధ్యక్షుడు మంజునాథ్, శ్రీనివాసులు,నరసింహులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** సావిత్రిబాయి జయంతి వేడుకలను పట్టణంలోని బాస్ కార్యాలయంలో బాస్, విసికె పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ విద్య కోసం సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బాస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సచిన్, జిల్లా కార్యదర్శి సింగన్న, మండల అధ్యక్షులు పలక వెంకటేష్, మాధవ, వెంకటేష్, బి.కే.శంకర, వెంకీ, శ్రీనివాసులు, గంగాద్రి, మనోహర్, సీతారాం, ఖాదరవల్లి, షాదాబ్, నరసింహులు, మంజునాథ, పర్షియా పాల్గొన్నారు.**రాయచోటి:** భారతీయ అంబేద్కర్ సేన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ కేంద్రంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్ మాట్లాడుతూ సావిత్రి బాయిపూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ద్వారా విద్య నేర్చుకొని ప్రథమ మహిళా ఉపాధ్యాయినిగా అనేక మందిని విద్యావంతులు తీర్చిది ద్దారని అన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు రామాంజులు, న్యాయవాది ఈశ్వర్, బాస్ నాయకులు రామకృష్ణ, అక్బర్ అలీఖాన్, రెడ్డిరాజు, దిలీప్‌జోషి, పామయ్య, మాల మహానాడు ఈశ్వర్, రవిశంకర్, సూరి, చిన్న, రెడ్డిప్రసాద్, మోహన, తదితరులు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** తొలి మహిళా ఉపాధ్యా యురాలు, సామాజిక సంస్కర్త, బడుగుల విద్యాజ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తరిగొండ రోడ్డులోని మైనార్టీ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ పూలే దంపతులు తమ జీవితాన్ని పూర్తిగా అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి, సామాజిక చైతన్యం కోసమే త్యాగం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ.ఆర్ మంజుల, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.**గాలివీడు :** ప్రతి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతిరావుపూలేని ఆదర్శంగా తీసుకోవాలని బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెహదిన్ పేర్కొన్నారు. స్థానిక బాలురు ఉన్నత పాఠశాల ఆవరణంలో సీనియర్ ఉపాధ్యాయుడు కాణాల శివారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ మహిళల్లో ఎంతో చైతన్యం తేవడానికి జ్యోతిరావుపూలే కృషి చేసారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌస్‌మొదీన్, సుబ్బరాయుడు, రవికుమార్, నాగరాజు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల కేంద్రంలోని కెజిబివి కళాశాలలో క్రాంతి జ్యోతి ఆధునిక భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్‌రాజు, నాగ తిరుమలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలిక విద్య కోసం పాటుపడ్డారని ఆనాటి కాలంలోని మూఢనమ్మకాలను వ్యతిరేకంగా అనాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రూత్ మేరీ, ఎస్టియు మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ఎస్‌టియు నాయకులు నరేంద్ర, సిద్దయ్య, యుటిఎఫ్ నాయకులు సాంబశివ, పిఆర్‌టియు నాయకులు మహేష్, బిటిఎ నాయకులు పాల్గొ న్నారు. **లక్కిరెడ్డిపల్లి :** సావిత్రిబాయిపూలే జయంతిని లక్కిరెడ్డిపల్లి టౌన్ దుకాణం డీలర్ లక్ష్మీరాజ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు. లక్ష్మీదేవి, అచ్చమ్మ, అరుణ, ఫరీదా, లక్ష్మిసుబ్బమ్మ, అరుం ధతి, రజియా బేగం, హిమబిందు, సాయి దీపన్విత, దేవదాసు, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా పాలన :'గడికోట'


గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

గ్రామ సచివాలయాలతో ప్రజలకు మరింత చేరువగా పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఆర్‌అండ్ఆర్ కాలనీ, శ్రీరామ్‌నగర్, కొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రాలను జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ దేవనాథ్‌రెడ్డితో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పారదర్శక పాలన అందుతుందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో కూడా సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించారని అన్నారు. పేదల సంతోషమే ప్రభుత్వ ధ్యేయంగా జగనన్న సుపరిపాలన అందిస్తున్నాడని కొనియాడారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ దేవనాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల చెంతకే సిఎం జగన్ పరిపాలన అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.అంజలి, ఎంపిటిసి, శ్యామ్, లక్ష్మీరెడ్డి, చక్రపాణిరెడ్డి, రమణ స్థానికప్రజలు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'ను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట


క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ఆడుదాం ఆంధ్రను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక గొల్లపల్లి పంచాయతీలో బుధవారం ఆడదాం ఆంధ్ర క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు.అనంతరం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గత నాలుగు దశాబ్దాల కాలంలో జరుగని అభివృద్ధిని కేవలం నాలుగున్నరేళ్ల కాలంలో చేసి చూపించామన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించామని, మరోసారి వైసిపిని ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అవసరమైన ప్రతి చోటా తారురోడ్లు, సిసి రోడ్లు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శంకరయ్య, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్‌రెడ్డి, వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ, మండల జెఎసి కన్వీనర్ రెడ్డిహరి, వైసిపి ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, రాపూరి వారిపల్లి సర్పంచ్ రామకృష్ణ, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, సద్దాం, సోషల్ మీడియా కూకన్ విన్నర్ తన్వీర్, వైసిపి నాయకులు వాసుదేవ రెడ్డి, సదాశివారెడ్డి, వేములేటి కోట సర్పంచ్ రవీందర్‌రెడ్డి, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎస్‌పి


క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌పి కృష్ణారావు

ప్రజాశక్తి-వీరబల్లి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్‌పి కృష్ణారావు పేర్కొన్నారు. బుధారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లివిన్ డయాగ్నస్టిక్స్ అధినేత గాలివీటి వివేకానందరెడ్డి తన సొంత ఖర్చులతో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి మొదటి మాజీ జడ్‌పిటిసి కీ.శే. గాలివీటి రామకృష్ణారెడ్డి క్రికెట్‌టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. క్రికెట్‌ను టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎస్‌పి కృష్ణారావు హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి చదువు, ఆటలు సమపాలల్లో ఉండాలని సూచిం చారు. క్రీడాకారులకు అనువుగా మైదానం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లీశ్వరి, మండల వైసిపి యువ నాయకులు గాలివిటి వీరనా రెడ్డి, జడ్‌పిటిసి శివరాంగౌడ్, ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ కొండా విశ్వ కిరణ్‌రెడ్డి, బరోడా బ్యాంక్ రీజనల్ మేనేజర్ అమర్నాథ్‌రెడ్డి, ఎంపిటిసి పురుషోత్తంరెడ్డి, వైసిపి నాయకులు కుళాయిరెడ్డి ధర్మారెడ్డి, మాజీ ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సచివాలయా కన్వీనర్ నరేష్, ఎన్‌సిసెల్ రామ , ఉపాధ్యాయులు,ఎన్‌సిసి ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు : 'చింతల'

ప్రజాశక్తి-పీలేరు


పింఛన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

అర్హులైన వారందరికీ సామాజిక పింఛన్‌లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి తెలిపారు. బుధవారం పీలేరు పంచాయతీ కార్యాలయం ఆవరణంలో సర్పంచ్ షేక్ జీనత్‌షఫీ అధ్యక్షతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలానికి మంజూరైన 181 కొత్త పెన్షన్లతో పాటు రూ.3వేలకు పెంచిన పాత పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ప్రత్యేక ప్రతిభావంతులు, డయాలిసిస్ బాధితులకు వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక పేరుతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తోందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటికి వాలంటీర్లు వెళ్లి తలుపు తట్టి వారికి అందిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎండి షఫీ, వైస్ ఎంపిపిలు హరిత, ఎన్‌వి.చలపతి, పంచాయితీ రాజ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ షేక్ హబీబ్‌బాషా, వార్డు సభ్యులు, ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, పంచాయతీ ఇఒ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** మండలంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి అనసూయమ్మ, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను రూ.3వేలకు పెంచుకున్నారని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్కందప్ప, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎంఇఒ త్యాగరాజు, చైర్మన్ భార్గవ్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్, మల్లయ్య కొండ చైర్మన్ మల్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు జమల్‌బాషా, వైస్‌ఎంపిపి కరీం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కోటిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ నందిగం సురేష్

సిఎం జగన్‌తోనే సామాజిక న్యాయం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం సాధ్యమని సినీ నటుడు అలీ, ఎంపీ నందిగం సురేష్ లు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొల్లంగంగిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని టోల్గేట్ వద్ద సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు.ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు జగన్ పాలన పట్ల సంతృప్తితో ఉన్నారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలను రాజకీయంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో అధిక సీట్లను కేటాయించారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. నవరత్నాల పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ప్రతి పక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలెవ్వరూ నమ్మరని అన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధి, సంక్షేమం కోసం మరోమారు ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ సుకుమారెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ద్వజారెడ్డి, వైసిపి కన్వీనర్లు చెవు శ్రీనివాసులురెడ్డి, సాయి కిషోర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్రయాదవ్, స్టీరింగ్ కమిటీ సభ్యులు హేమన వర్మ, సుధాకర్ రాజు, తొండం రాజేంద్ర, ఎంపిటిసి జనార్ధన్‌రాజు, సర్పంచ్‌లు దార్ల చంద్రశేఖర్, రామకృష్ణ, వినోద్, సుబ్రమణ్యం రాజు, హరికృష్ణ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకారంపల్లెలో పశువిజ్ఞాన బడి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్


పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యులు

జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పెద్ద కారంపల్లి, చిన్న కారంపల్లి గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.విజయ భాస్కర్‌రావు, సహాయ సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్ ఆధ్వర్యంలో పశువిజ్ఞానబడి నిర్వహించారు. యాజమాన్య పద్ధతుల గురించి, గాలికుంటు టీకాలు, పశుగ్రాసములు పెంపుదల వంటి అంశాలపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రావు మట్యాడుతూ కార్యక్రమంలో భాగంగా నాలుగు నెలలు దాటిన దూడలు నుండి సుమారు 146 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. అలాగే మునర వ్యాధి పథకంలో భాగంగా 500 గొర్రెలు మేకలకు చీరపారుడు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెవిఒ వరదయ్య, ఎల్‌ఎస్‌ఎ బసవరాజు, ఒఎస్‌లు వరలక్ష్మి, హరిబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బిఎల్‌ఒపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని నాగవరం పంచాయతీలో ఇంజినీరింగ్ అసిస్టెంట్, బిఎల్‌ఒగా విధులు నిర్వహిస్తున్న చిట్టిపిరెడ్డి గంగాధర్ అనే వ్యక్తిని విధులు నుంచి సస్పెండ్ చేసినట్లు తహశీల్దార్ శిరీష తెలిపారు. విధులకు సమయానికి హాజరు కాకపోవడం, నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడంతో రాజంపేట పార్లమెంట్ టిడిపి వాణిజ్య విభాగం సెక్రటరీ బుంగటావుల రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై వచ్చిన పలు ఆరోపణలపై ఉన్నతాధికారులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా అతనిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు అందాయని ఆమె తెలిపారు.


జయమ్మకు చెక్కును అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

బాధితురాలికి రూ.50 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -చిట్వేలి

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చిట్వేలి బ్రాహ్మణవీధికి ఆవుల జయమ్మకు ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రూపానందరెడ్డి తనయుడు ముక్కాసాయి వికాస్‌రెడ్డి రూ.50వేలు ఆర్థికసాయం చేశారు. జయమ్మకు ఉదర సమస్యతో పాటు శరీరంపై బొబ్బలు రావడంతో వేలూరు సిఎంసి చికిత్స చేయిస్తున్నామని, చికిత్సకు రూ.5లక్షలు ఖర్చువుతుందని వైద్యులు చెప్పారు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మా దీన పరిస్థితిని తెలుసుకున్న సాయివికాస్‌రెడ్డి రూ.50వేల చెక్కును అందించి ఆదుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా సిహెసెస్ సభ్యులు సాయివికాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. మానవత సభ్యులు శాంతిరథం ఏర్పాటుకు సహకారం అందించాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహ, తిరుమలరెడ్డి, మానవతా బాధ్యులు సాయిరాం, మునిరావు, సిహెచ్‌ఎస్ సభ్యులు ఇంతియాజ్ నాగేశ్వర, శివారెడ్డి, వరుణ్ కుమార్, రోడ్ల మోహన్ శివప్రసాద్ రాజు సుబ్రమణ్యం రెడ్డి, సుధీర్‌రెడ్డి, చిన్న, కరిముల్లా పాల్గొన్నారు.

వారికి పదవులే ముఖ్యం : వైసిపి

ప్రజాశక్తి -రాయచోటి టౌన్

టిడిపిలో చేరిన ఎమ్మెల్సీ రామచంద్రయ్య, ద్వారకనాథ్‌రెడ్డిలకు పదవులే ముఖ్యమని వైసిపి పట్టణ జనరల్ సెక్రటరీ రియాజుర్ రెహమాన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నవాజ్‌క్రిష్, కౌన్సిలర్ సుగవాసి శ్యామ్ పేర్కొన్నారు. బుధవారం మసాపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపిలో ఉండి ఏనాడూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధి గురించి పట్టించుకో లేదని పదవుల కోసం పాకులాడరని అన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ప్రజల సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని అన్నారు. సి.రామచంద్రయ్య నాడు ప్రజారాజ్యంపార్టీని భ్రష్టు పట్టించాడని రేపు టిడిపిని సైతం భ్రష్టు పట్టిస్తాడని అన్నారు. పదవుల కోసమే రామచంద్రయ్య పార్టీల ఫిరాయింపు చేస్తున్నారని విమర్శించారు. పదవుల కోసం పార్టీలు మారేవారు స్వచ్ఛందంగా మారవచ్చు కానీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, సిఎం జగన్‌పై బురదజల్లితే సహించేది లేదన్నారు.

క్రైం కార్నర్

నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-కలకడ

నాటు సారాను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు. మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ కలకడకు వెళ్లే దారిలో వడ్డేపల్లి క్రాస్ వద్ద నాటుసారా తరలిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు.పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించి బాలయ యగారిపల్లెకు చెందిన కుమ్మరి కృష్ణయ్య అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రెండు కవర్లలో పది లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.